ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 31.12.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర మంత్రివర్గం ఈరోజు రెండు హైవే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.

2. ఓరల్ గా తీసుకునే, నిమెసులైడ్ 100 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ ఉన్న అన్ని మందుల తయారీ, అమ్మకం, పంపిణీని ప్రభుత్వం నిషేధించింది.

3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2026 నూతన సంవత్సరం సందర్భంగా దేశ, విదేశాలలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. కొత్తగా అమలులోకి వచ్చిన వికసిత్ భారత్ – జీ రామ్ జీ పథకం కార్మికుల ఉపాధికి సురక్షితం అని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

-------------------------

**CABINET – DECISIONS**

కేంద్ర మంత్రివర్గం ఈరోజు రెండు హైవే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటిలో నాసిక్ - సోలాపూర్ కారిడార్, ఒడిశాలోని 326వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ ఉన్నాయి. మహారాష్ట్రలో నాసిక్- సోలాపూర్-అక్కల్‌కోట్ కారిడార్ నిర్మాణానికి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 374 కిలోమీటర్ల హైవేను 19 వేల 142 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తారు. సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన ప్రాంతీయ నగరాలైన నాసిక్, అహల్యానగర్, సోలాపూర్, కర్నూలుకు అనుసందానిస్తుంది.

**(S/B ASHWINI VAISHNAW)**

మెరుగైన రోడ్డు కనెక్టివిటీ మార్కెట్లు, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి అవకాశాలను పెంచడం ద్వారా స్థానికులకు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, పర్యాటక కేంద్రాలకు నేరుగా ప్రయోజనం కలుగుతుంది.

**NSD**

-------------------------

**HEALTH-NIMESULIDE BAN**

ఓరల్ గా తీసుకునే, నిమెసులైడ్ 100 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ ఉన్న అన్ని మందుల తయారీ, అమ్మకం, పంపిణీని ప్రభుత్వం నిషేధించింది. డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డుతో సంప్రదించి, దీనిని డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లోని సెక్షన్ 26A కింద నిషేధించినట్లు ఆరోగ్య కుటుంబ, సంక్షేమ మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. నిమెసులైడ్ కలిగిన అన్ని నోటి మందుల వాడకం మానవులకు ప్రమాదాన్ని కలిగించే అవకాశం ఉందని మంత్రిత్వ శాఖ తెలిపింది. నిమెసులైడ్ మందుకు సురక్షితమైన ప్రత్యామ్నాయాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని కూడా పేర్కొంది.

**NSD**

-------------------------

**RURAL DEVELOPMENT- LAND STACK PILOT**

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్ర శేఖర్ పెమ్మసాని ఈరోజు న్యూఢిల్లీలో ల్యాండ్ స్టాక్ పైలట్ రెవెన్యూ పదకోశం పుస్తకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి..... ఈ కార్యక్రమాలు భూ రికార్డులలో మరింత స్పష్టత, స్థిరత్వం, విశ్వాసాన్ని తీసుకురావడంపై దృష్టి సారిస్తాయని అన్నారు. ఇది కీలకమైన డేటాసెట్‌లను ఏకీకృతం చేస్తుందని, వివిధ భాషలలో భూమికి సంబంధించిన పదజాలాన్ని సరళీకరిస్తుందని తెలిపారు.

**NSD**

-------------------------

**PARIKSHA PE CHARCHA – RECORD:**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం *పరీక్షా పే చర్చా ఒక* మైలురాయిని అధిగమించింది. నిన్నటివ రకు మూడు కోట్లకు పైగా (రిజిస్ట్రేషన్లు) జరిగాయని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమం నిజమైన ప్రజా ఉద్యమంగా ఉందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశ వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమానికి పెరుగుతున్న ప్రజాదరణ స్పష్టమవుతోందని విద్యామంత్రిత్వ శాఖ చెప్పారు. విద్యార్థుల మానసిక స్వస్థత పై దృష్టి సారించి, పరీక్షల పట్ల సానుకూల దృక్పథాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నిర్వహిస్తారు.

**NSD**

-------------------------

**PREZ-NEW YEAR EVE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 2026 నూతన సంవత్సరం సందర్భంగా దేశ, విదేశాలలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తన సందేశంలో నూతన సంవత్సరం - కొత్త శక్తికి, సానుకూల మార్పుకు ప్రతీక అని, ఇది ఆత్మపరిశీలన కొత్త సంకల్పాలకు ఒక అవకాశం కల్పిస్తుందని అన్నారు. దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రతి ఒక్కరు నిబద్ధత కలిగి ఉండాలని రాష్ట్రపతి కోరారు. 2026 సంవత్సరం అందరికీ శాంతి, సంతోషం, శ్రేయస్సును తీసుకువస్తుందని రాష్టపతి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

-------------------------

**MURUGAN - CALENDAR LAUNCH**:

ఈ ఏడాది ప్రభుత్వం అనేక కీలక సంస్కరణలను అమలు చేసిందని, ఇవి వికసిత్ భారత్ 2047 దిశగా దేశం సాగుతున్న జాతీయ ప్రయాణంలో ముఖ్యమైన అధ్యాయాలుగా నిలిచాయని సమాచార ,ప్రసార శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్ ఈరోజు అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు 2026 సంవత్సరానికి భారత ప్రభుత్వం క్యాలెండర్ ఆవిష్కరిస్తూ, ఈ సంస్కరణలు సమగ్ర వృద్ధిని సాధించడం, ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, అలాగే దేశ దీర్ఘకాలిక అభివృద్ధికి స్థిరమైన పునాదిని వేయడం అనే స్పష్టమైన లక్ష్యంతో రూపకల్పన చేయబడ్డాయని ఆయన వివరించారు.

**(బైట్ డా. ఎల్. మురుగన్)**

ఈ సందర్భంగా సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ... ఈ క్యాలెండర్ డిజైన్‌ను ఎంతో జాగ్రత్తగా రూపొందించామని, ఇది ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టంగా ప్రతిబింబిస్తుందని చెప్పారు.

**(బైట్ సంజయ్ జాజు)**

**NSD**

-------------------------

**గవర్నర్**

2026 సంవత్సరం ప్రజలందరికీ ఆరోగ్యం, శ్రేయస్సు కలిగిస్తూ.. ఆకాంక్షలను నెరవేర్చాలని, శాశ్వత ఆనందాన్ని తీసుకురావాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గవర్నర్ ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధి ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా వికసిత్ భారత్ దార్శనికతకు ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు.

**DESK**

-----------------------------

**SHIVRAJ-VIKSIT BHARAT**

కొత్తగా అమలులోకి వచ్చిన వికసిత్ భారత్ – జీ రామ్ జీ పథకం కార్మికుల ఉపాధికి సురక్షితం అని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. పరిపాలనా విభాగం కింద ఖర్చుల పరిమితిని మునుపటి 6 శాతం నుండి 9 శాతానికి పెంచినట్లు మంత్రి చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలు - కార్మికులకు సత్వర చెల్లింపులకు ఈ పథకం వీలు కల్పిస్తుందని అన్నారు.

**NSD**

-------------------------

**PM- AYODHYA ANNIVERSARY**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామమందిరం రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వార్షికోత్సవాన్ని విశ్వాసం, సంప్రదాయాల పండుగగా మోదీ అభివర్ణించారు.

**NSD**

------------------------

**DELHI GOVERNMENT**

2026 ఢిల్లీ జనవిశ్వాస సవరణ బిల్లును ఢిల్లీ ప్రభుత్వం ఆమోదించింది. ఢిల్లీ మంత్రివర్గం ఆమోదించిన ఈ బిల్లు స్వల్ప నేరాలకు సంబంధించిన ప్రక్రియలను సరళతరం చేసి కోర్టులో కేసుల సంఖ్య తగించి పాలనాపరమైన సమర్థత పెంచేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి రేఖ గుప్తా తెలియజేశారు. ఢిల్లీ శాసనసభ శీతాకాల సమావేశాలు వచ్చే నెల ఐదో తేదీన ప్రారంభమవుతాయని, బిల్లును ఆ సమావేశాల్లో ఆమోదిస్తారని ఆమె చెప్పారు. ఈ చట్టం ద్వారా ఢిల్లీ ప్రభుత్వం జీవనల్లో వసూలు పాటు వ్యాపారంలో వెసులుబాటును పెంపొందించేందుకు కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చెప్పారు.

**NSD**

------------------------

**GAURAV** **EP- I**
**31.12.2025**
**PREZ-NEW YEAR EVE**

President Droupadi Murmu today extended her greetings to citizens of the country and abroad on the eve of New Year 2026. In her message, the President said that the New Year symbolises renewed energy and positive change, and serves as an opportunity for self-reflection and fresh resolutions. President Murmu urged everyone to strengthen their commitment to the nation’s development, social harmony, and environmental protection. The President expressed hope that 2026 will bring peace, happiness, and prosperity to all, and infuse new energy to build a stronger and more prosperous India.